ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	590.00 (312.5050)	67,753	63,129
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	642.30 (3.77)	1009.48	512.82
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	170.40 (39.66)	39,669	2,400

చికెన్ ధరలు | లైవ్: రూ.110 | డ్రెస్: రూ.190 | స్కిన్‌లెస్: రూ.210



ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించి మాట్లాడుతున్న శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతాం

- అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ దక్కాలి
- గంధమల్ల రిజర్వాయర్ పనులు త్వరలో ప్రారంభం
- ఉపాధి హామీలో రాష్ట్రంలో జిల్లాకు ప్రథమ స్థానం
- రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం
- పలు సంక్షేమ పథకాల అమలుతో జిల్లా అభివృద్ధి పథంలో
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

యాదాద్రి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్లి అభివృద్ధి ఫలాలు అందరికీ దక్కేలా కృషి చేస్తామని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడతామని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భువనగిరి జూనియర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరించిందన్నారు. జిల్లాలో పంచాయతీలు, మునిసిపాలిటీల్లో గ్రామ సభలు నిర్వహించి 2.68 లక్షల దరఖాస్తులు, 26 ప్రజాసేవా కేంద్రాల ద్వారా 26,191దరఖాస్తులు స్వీకరించిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో 61.21లక్షల మందికి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిందని, అందుకు ప్రభుత్వం రూ.31.04లక్షలు సబ్సిడీగా చెల్లించిందన్నారు. రూ.500లకు వంటగ్యాస్ ఇచ్చేందుకు 1.16 లక్షల మందిని లబ్ధిదారులుగా గుర్తించి, రూ.7.32కోట్లు సబ్సిడీగా ఇచ్చిందన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా 1.41లక్షల మందికి ఉచిత విద్యుత్ అందించిందని, అందుకు ప్రభుత్వం రూ.19.89లక్షలు చెల్లించిందన్నారు. ధరణిలో 97వేల దరఖాస్తులు రాగా, 92వేలు పరిష్కరించిందన్నారు. జిల్లాలో నేరాల నియంత్రణకు 13,841కెమెరాలను ఏర్పాటు చేశామని, 53 అటవీ బ్లాకుల్లో 10చోట్ల అర్బన్ లాంగ్ స్పేస్ అభివృద్ధి చేసి ప్రారంభించామన్నారు. వనమహోత్సవంలో భాగంగా 17.44లక్షల మొక్కలు నాటనున్నామని, అటవీ సంరక్షణ కోసం కందకాలు, ఫెన్సింగ్, సరిహద్దు స్తంభాలు నిర్మించామన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

రైతుల సంక్షేమమే ధ్యేయంగా మొదటి దఫాలో 36వేల మంది రైతుల రుణాలు రూ.198కోట్లు ప్రభుత్వం మాఫీ చేసిందని, రెండో దఫా 17,991మంది రైతుల రూ.176.12 కోట్లు మాఫీ అయ్యాయన్నారు. మూడో దఫా అర్హులైన రైతులందరి రుణాలు మాఫీ చేయనున్నదన్నారు. రైతుబీమా పథకం కింద 1.31లక్షల మందిని చేర్పించిందని, గత ఏడాది మృతి చెందిన 535మంది రైతులకు రూ.26.75కోట్లు బీమాగా చెల్లించిందన్నారు. పీఎంకేఎస్ నిధి పథకంలో జిల్లాలో 17విడతల్లో రూ.341.34కోట్లు కేంద్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఇప్పటివరకు 3,536ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగైందని, అందుకు ప్రభుత్వం రూ.10.17కోట్లు సబ్సిడీ ఇచ్చిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ పనులు త్వరలోనే ప్రారంభించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. రూ.1,571కోట్లతో చేపట్టిన నృసింహసాగర్ రిజర్వాయర్ పనులు తుది దశలో ఉన్నాయని, సూరేపల్లిలో 966ఎకరాలు, ఈదులగూడెంలో 568ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించేందుకు ఎత్తిపోతల పథకాలను ప్రారంభించిందన్నారు. బీబీనగర్ మండలం పచ్చర్ల బోడుతండాలో 951ఎకరాల ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు ఉన్నాయన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచిందని, దీని ద్వారా 1,672 వైద్య సేవలను 4.39 లక్షల మంది పొందారన్నారు. మాతా శిశు ఆరోగ్య కిట్ పథకం కింద 89వేల గర్భిణులకుగాను 6వేల మందికి న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేసిందన్నారు. ప్రసవానంతరం 23,515 మందికి మాతా శిశు ఆరోగ్య కిట్స్ ఇచ్చిందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో 2లక్షల మంది, బస్తీ దవాఖానాల్లో 25వేల మందికి చికిత్సలు అందించిందని, ఆరోగ్యలక్ష్మి ద్వారా 9,070మంది బాలింతలకు, 13,342 మంది గర్భిణులకు పోషకాహారం అందిస్తున్నామన్నారు. నేతన్న చేయూత పథకం ద్వారా 11,888మంది కార్మికులకు రూ.44.63కోట్లు పొదుపు ఖాతాలో జమచేశామని, నేతన్న బీమా పథకంలో 10,686 మందిని చేర్చామన్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన 50మంది నేత కార్మికులకు రూ.2.50కోట్లు కుటుంబసభ్యులకు అందించామని, ప్రధానమంత్రి చేనేత ముద్ర లోన్ కింద 228 మందికి రూ.1.14కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు.

కొనసాగుతున్న అభివృద్ధి పనులు

జిల్లాలోని 421 గ్రామపంచాయతీల్లో ఆర్థిక సంఘం నిధులు రూ.1.68కోట్లు మంజూరు చేసిందన్నారు. మునిసిపాలిటీల్లో ఆరు డంపింగ్ యార్డులు నిర్మిస్తున్నామని, గ్రీన్ బడ్జెట్‌లో రూ.5.67కోట్లు కేటాయించామన్నారు. ఆరు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. మెప్మా ద్వారా జిల్లాలో 304 స్వయం సహాయక సంఘాలకు రూ.47.18లక్షలు, స్త్రీనిధి కింద 140 సంఘాలకు రూ.4.40కోట్లు మంజూరు చేశామని తెలిపారు. రూ.420కోట్లతో 85.5కిలోమీటర్ల రోడ్డు, వంతెనల పనులు కొనసాగుతున్నాయని, నాన్‌ప్లాన్ కింద రూ.188కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. రైల్వే సేఫ్టీ కింద ఆలేరులో రూ.11కోట్లతో అండర్ బ్రిడ్జి, మరో రూ.43కోట్ల పనులు జరుగుతున్నాయని తెలిపారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా 558 పాఠశాల్లో రూ.25.81కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు.

ఉపాధి హామీలో ప్రథమ స్థానం

ఉపాధి హామీ పథకం కింద 22.21లక్షల పనిదినాలు కల్పించి, రూ.60.17కోట్లు ఖర్చుచేశామన్నారు. కూలీలకు పనులు కల్పించడంలో 131శాతం లక్ష్యాన్ని సాధించి రాష్ట్రంలో జిల్లా మొదటిస్థానంలో నిలిచిందన్నారు. రూ.614కోట్ల రుణాలకు రూ.160కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.



వైద్య ఆరోగ్యశాఖ శకటం

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

● కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి అర్బన్, ఆగస్టు 15: అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. 78వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గురువారం కలెక్టర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఉద యం 9గంటలకు జెండా ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలందరికీ అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, కలెక్టరేట్ ఏవో సి.జగన్మోహన్‌ప్రసాద్ పాల్గొన్నారు.



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

ఒకరికి బదులు మరొకరు

● అరగంట ఆలస్యంగా వచ్చిన ప్రత్యేకాధికారి ● జెండా ఆవిష్కరించిన సూపరింటెండెంట్

చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ సందర్భంగా కొంత సందిగ్ధం నెలకొంది. జాతీయ జెండాను ఆవిష్కరించాల్సిన ప్రత్యేకాధికారి అరగంట ఆలస్యంగా రావడంతో స్థానికుల ఒత్తిడి మేరకు సూపరింటెండెంట్ జెండాను ఎగురవేశారు. గురువారం ఉదయం 8.45 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి పి.రవీందర్ జాతీయ జెండాను ఆవిష్కరించాల్సి ఉంది. ఇక్కడ జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం చివరగా ఆర్డీవో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీ. కానీ ఎంపీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసేందుకు ప్రత్యేకాధికారి రాకపోవడంతో ప్రజాప్రతినిదులు, స్థానిక ప్రముఖులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ అక్కడి నుంచి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లిపోయారు. ఆర్డీవో కార్యాలయం వద్ద తొమ్మిది గంటలకు జాతీయజెండాను ఎగుర వేసిన తర్వాత కూడా ప్రత్యేకాధికారి రాకపోవడంతో ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పతాకానికి అవమానం జరగ కూడదన్న ఉద్దేశంతో సూపరింటెండెంట్ విజయ్ కుమార్‌తో జాతీయ జెండాను ఎగురవేయించారు. జెండావిష్కరణ చేసిన అనంతరం కొద్దిసేపటికి విచ్చేసిన ప్రత్యేకాధికారి రవీందర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సూపరింటెండెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన ఛాంబర్‌లోకి వెళ్లిపోయారు. ఇదిలా ఉంటే జాతీయ జెండావిష్కరణ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రత్యేకాధికారి రవీందర్‌పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవో శేఖర్‌రెడ్డికి పలువురు ఫిర్యాదుచేశారు.



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సూపరింటెండెంట్ విజయ్ కుమార్

మూడో విడత రుణమాఫీ షురూ

● 9,995 కుటుంబాలకు రూ.164.66కోట్లు

యాదాద్రి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రకటించిన విధంగానే రూ.2లక్షల్లోపు రుణమాఫీ హామీ పూర్తిగా నెరవేరనుంది. ఇప్పటికే రెండు విడతలుగా రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం, మూడో విడతకు సంబంధించిన ఉత్తర్వులను గురువారం జారీ చేసింది. మొదటివిడతలో రూ.లక్షలోపు, రెండోవిడతలో రూ.లక్షనుంచి రూ.1.50లక్షల వరకు రుణాలు మాఫీ చేసింది. గురువారం రూ.1.50లక్షల నుంచి రూ.2లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీచేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. శుక్రవారం రుణాలను మాఫీచేసేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. జిల్లాలోని 17 మండలాల్లో రూ.2లక్షలలోపు రుణాలు తీసుకున్న రైతు కుటుంబాలు 9,995 ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 13,011 బ్యాంకు ఖాతాల్లో రూ.164.66కోట్లు రుణమాఫీ సొమ్ము జమకానుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరిచేందుకు, వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ... పంటరుణాల మాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా ప్రభుత్వం గుర్తించింది. పంటరుణమాఫీ రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించి, వారు బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీపై కొత్త రుణాలు తీసుకునేందుకు, ఈ రుణమాఫీ ఉపయోగపడుతుందని ప్రభుత్వం పేర్కొంది. భూమి ఉన్న ప్రతీ రైతు కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తిస్తుంది. అయితే ఈ పథకం కింద స్వల్పకాలిక పంట రుణాలు మాత్రమే వర్తిస్తాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పంటల కోసం తీసుకున్న రూ.2లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని చెప్పి, ఆ మేరకు అమలు చేస్తోంది. మూడు విడతలుగా రుణమాఫీ చేస్తామని ప్రకటించి, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి, ప్రత్యేక అధికారులను నియమించింది. రాష్ట్రంలో ఉన్న వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులకు మాఫీ వర్తిస్తుంది. 2018 డిసెంబరు 12వ తేదీన మంజూరైన, రెన్యూవల్ అయిన రుణాలకు, 2023 డిసెంబరు 9వ తేదీ నాటికి బకాయి ఉన్న పంటరుణాలకు ఈ పథకం వర్తిస్తుంది. మొదటి విడతలో 36వేల మంది రైతులకు సంబంధించిన రూ.198.11కోట్లు, రెండో విడతలో 17,991 మంది రైతులకు సంబంధించిన రూ.176.12కోట్లు రుణమాఫీ ఇప్పటికే పూర్తయింది.



చౌటుప్పల్‌లో రద్దీ



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ



చౌటుప్పల్ పూల మార్కెట్‌లో సందడి

చౌటుప్పల్ పట్టణంలో గురువారం రద్దీ నెలకొంది. ఓవైపు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు కొనసాగుతుండగా, మరో వైపు శ్రావణ శుక్రవారం సందర్భంగా వినియోగదారులతో పూల మార్కెట్ కిక్కిరిసి పోయింది. శుక్రవారం నిర్వహించే వరలక్ష్మి వ్రతాల కోసం పూలను కొనుగోలు చేసేందుకు మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ● చౌటుప్పల్ టౌన్

తెలంగాణ ఉద్యమకారులకు పింఛన్ ఇవ్వాలి

మోత్కూరు, ఆగస్టు 15: దేశంకోసం పోరాడిన స్వాతంత్ర్య సమర యోధులకు పించన్ ఇస్తున్నట్లుగానే, రాష్ట్రం కోసం పోరాడిన తొలి, మలి దశ ఉద్యమకారులను గుర్తించి నెలకు రూ.20వేల పించన్ ఇవ్వాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. తెలంగాణ మలి ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి జయంతి సందర్భంగా గురువారం మోత్కూరు హైస్కూల్ చౌరస్తాలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి త్యాగం వెలకట్టలేనిదన్నారు. కార్యక్రమంలో అవిశెట్టి అవిలిమల్లు, కలిమెల నర్సయ్య, నిలిగొండ మత్స్యగిరి, చిర్రబోయిన కొమురయ్య, అన్నందాసు విద్యాసాగర్, గొలుసుల కొండయ్య, అవిశెట్టి రామచంద్రు, ఉప్పలయ్య, మత్స్యగిరి, సురేష్‌చారి, దావూద్ పాల్గొన్నారు.



శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

గుట్టపై కొనసాగుతున్న పవిత్రోత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రధానాలయంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, హోమం నిర్వహిస్తున్న అర్చకులు

భువనగిరి అర్బన్, ఆగస్టు 15: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజైన గురువారం అర్చకస్వాములు ప్రత్యేక హోమ కార్యక్రమాలు నిర్వహించారు. గడిచిన ఏడాది కాలంలో తెలిసీతెలియక చేసే తప్పుల నివారణకు ఏటా పవిత్రోత్సవాలు చేపట్టడం ఆనవాయితీ. ఈ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం నవకలశ స్నపనం, యాగశాలలో ద్వార తోరణ పూజ, కుంభారాధన చేపట్టిన అర్చకస్వాములు ప్రత్యేక హోమ కార్యక్రమాలు నిర్వహించారు. లఘు పూర్ణాహుతి, గర్భాలయంలో మూలవరులకు లఘు పవిత్రధారణ చేపట్టిన అనంతరం మహా నివేదన తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం సుదర్శ చక్రారాధన, ఆవాహనం చేసి, అభిషేకించి ఏటా ఒక రోజు వేసే పూలమాల వేశారు. వేద మంత్రోచ్ఛరణల నడుమ మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా, అర్చకస్వాములు పాంచరాత్రాగమ శాస్త్ర రీతిలో పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

నేటి ఉత్సవాలు

శుక్రవారం జరిగే పవిత్రోత్సవాల్లో భాగంగా ఉదయం మహాపూర్ణాహుతి, స్వామిఅమ్మవార్లకు, ఆళ్వార్లకు, అర్చకస్వాములకు పవిత్రధారణతో పవిత్రోత్సవం పరిసమాప్తి అవుతాయని వేదపండితులు తెలిపారు.

యాదగిరికొండపై భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులతో గురువారం యాదగిరికొండపై రద్దీ నెలకొంది. స్వాతంత్ర్య దినోత్సవం సెలవు రోజు కావడంతో ఇష్టదైవాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో వాహనాలపై తరలివచ్చారు. సుమారు 20వేల మంది భక్తులు క్షేత్ర దర్శనానికి రాగా ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైన్లలో భక్తుల రద్దీ కొనసాగింది. ప్రధానాలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, ప్రసాద విక్రయశాల వద్ద భక్తుల రద్దీ ఉండగా, ఆలయ ఉత్తర దిశలో ఫొటోలు దిగేందుకు పోటీపడ్డారు. భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాటుచేశారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.28,10,361 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో భాస్కర్‌రావు తెలిపారు. కాగా స్వామివారిని తెలంగాణ టూరిజం ఎండీ డాక్టర్ కే లక్ష్మి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద కుటుంబసభ్యులతో వేర్వేరుగా దర్శించుకున్నారు. వేద పండితులు వారికి ఆశీర్వచనం చేసి ప్రసాదాలను అందజేశారు. అంతకుముందు ప్రత్యేక పూజల్లో వారు పాల్గొన్నారు.

సీఎం నుంచి మెడల్స్ అందుకున్న పోలీసులు

కోదాడ / చౌటుప్పల్ రూరల్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాకు చెందిన పోలీసులు సీఎం రేవంత్‌రెడ్డి నుంచి మెడల్స్ అందుకున్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి, యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్‌లు ఇండియన్ పోలీస్‌మోడల్‌ను అందుకున్నారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం వీరికి మెడల్స్‌ను అందజేశారు. వీరికి సీనియర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.


సీఎం రేవంత్‌రెడ్డి నుంచి మెడల్స్ అందుకుంటున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్ఐ శ్రీనివాస్

ఎర్రకోట వద్ద వేడుకల్లో కోదాడ విద్యార్థిని

కోదాడ రూరల్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా భారత రక్షణశాఖ బాలలకు వివిధ పోటీలను నిర్వహించింది. అత్యుత్తమంగా నిలిచిన 250మంది చిన్నారులను న్యూఢిల్లీలోని ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు ఆహ్వానించింది. ప్రధాని నరేంద్రమోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించే ఈ కార్యక్రమంలో చిన్నారులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. అందులో భాగంగా కోదాడ తేజ విద్యాలయానికి చెందిన ఆరో తరగతి విద్యార్థిని నిరంజన స్వాతంత్ర్య పోరాటయోధుల ఫ్యాన్సీ డ్రెస్ ఫొటో కాంటెస్టులో ఎంపికై రక్షణ శాఖ ఆహ్వానంతో వేడుకల్లో పాల్గొన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి గురువారం విలేకరులకు తెలిపారు.


ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న విద్యార్థిని నిరంజన

అక్రమంగా నిల్వచేసిన మద్యం పట్టివేత

వలిగొండ, ఆగస్టు 15 : నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేసిన మద్యాన్ని గురువారం యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన భీమగాని రంగయ్య కిరాణా దుకాణం నడుపుతున్నాడు. అందులో వివిధ రకాలకు చెందిన 40 బాటిళ్లను నిల్వచేసినట్లు విశ్వసనీయ సమాచారం అందడంత పోలీసులు తనిఖీలు చేపట్టారు. సదరు మద్యాన్ని స్వాధీనం చేసుకొని దుకాణ యజమాని రంగయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

భువనగిరిలో చైన్ స్నాచింగ్

భువనగిరి టౌన్, ఆగస్టు 15 : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో గురువారం రాత్రి చైన్‌స్నాచింగ్ జరిగింది. స్థానిక ఆర్‌బీ నగర్‌కు చెందిన సిరికొండ భాగ్యలక్ష్మి తన స్నేహితురాలితో కలిసి పనినిమిత్తం వెళ్తుంది. కిసాన్‌నగర్‌లో ఎదురుగా రెండు బైక్‌లపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలోంచి రూ.3.50లక్షల విలువైన ఐదు తులాల బంగారు పుస్తెలతాడును అపహరించుకుపోయారు. అయితే ఆ సమయంలో వీధిదీపాలు వెలగకపోతుండడంతో ఆ ప్రాంతమంతా చీకటిగా ఉంది. గొలుసు అపహరించిన వ్యక్తుల బైక్‌ల వెనుక వారిద్దరూ అరుస్తూ పరిగెత్తినా ఫలితం దక్కలేదు. సమాచారం తెలుసుకున్న పట్టణ ఎస్ఐ మల్లయ్య సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల పుటేజీలను సేకరిస్తున్నారు.


సంఘటనా స్థలంలో విచారణ జరుపుతున్న పోలీసులు

నకిరేకల్ మునిసిపల్ తాత్కాలిక చైర్మన్‌గా ఉమారాణి

నకిరేకల్, ఆగస్టు 15 : నల్లగొండ జిల్లా నకిరేకల్ మునిసిపాలిటీ తాత్కాలిక చైర్‌పర్సన్‌గా ప్రస్తుత వైస్‌చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌గా ఉన్న రాచకొండ శ్రీనివాస్‌గౌడ్‌పై ఈ నెల 12వ తేదీన అవిశ్వాసం నెగ్గడంతో ఆయన పదవిని కోల్పోయాడు. దీంతో వైస్‌చైర్మన్ మురారిశెట్టి ఉమారాణిని తాత్కాలిక చైర్‌పర్సన్‌గా నియమిస్తూ కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాల జారీ చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో గురువారం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


తాత్కాలిక చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపడుతున్న ఉమారాణి

ఎత్తిపోతల పంటకాల్వలకు నీళ్లు

- ఫలించిన రైతుల శ్రమదానం
- ముమ్మరం కానున్న వరినాట్లు

నిడమనూరు, ఆగస్టు 15 : రైతుల శ్రమ ఎట్టకేలకు ఫలించింది. పంట కాల్వలకు సజావుగా సాగు నీరు వస్తుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగు పనులను ముమ్మరం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలోని ఎల్ 4-5 ఎత్తిపోతల పథకం కింద పంట కాల్వలకు ఈ నెల 13 నుంచి నీటిని విడుదల చేశారు. దీంతో ఆయకట్టు కింద వరినాట్లు ముమ్మరం కానున్నాయి. రెండేళ్లుగా సాగర్ కాల్వలకు నీటి విడుదల లేకపోవడంతో ఎత్తిపోతల పథకాల కింద భూములు కూడా సాగుకు నోచుకోలేదు. ఈ ఏడాది ఎగువ నుంచి వచ్చిన భారీ వరదలతో నాగార్జునసాగర్ జలాశయంలో సమృద్ధిగా నీరు చేరడంతో కాల్వలకు నీటిని విడుదల చేశారు. కానీ ఎత్తిపోతల పథకాల కింద పంటకాల్వలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కాల్వల్లో పూడిక పేరుకుపోవడంతో పాటు కంపచెట్లు, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగాయి. దీనికితోడు అనేకచోట్ల గండ్లు, బుంగలు పడటంతో పంట కాల్వల ద్వారా ముప్పారం భూములకు సక్రమంగా సాగునీరు చేరే అవకాశం లేదు.


పూడిక తొలగించిన కాల్వ ద్వారా పొలాలకు వెళ్తున్న నీరు

దీంతో గ్రామానికి చెందిన పలువురు రైతులు తెలకపల్లి శంకర్ ఆధ్వర్యంలో శ్రమదానానికి ముందుకొచ్చారు. సొంత ఖర్చులతో కాల్వల్లో పెరిగిన కంపచెట్లు, పూడికను జేసీబీతో యుద్ధప్రాతిపదికన తొలగించుకున్నారు. అంతేగాకుండా గండ్లు, బుంగలు పడిన చోట్ల పొలాలకు సాగునీరు సక్రమంగా పారేందుకు పటిష్ఠంగా నీసీ ఏర్పాటు చేసుకున్నారు. అధికారులు కూడా రైతులకు కావాల్సిన కొంతమేరకు సామాగ్రిని అందించారు. దీంతో దెబ్బతిన్న పంటకాల్వలు రైతుల శ్రమతో ఎట్టకేలకు మెరుగయ్యాయి. మంగళవారం నుంచి కాల్వలకు నీటిని వదలడంతో కాల్వల్లో నీటి ప్రవాహం కనిపిస్తోంది. రెండేళ్ల తర్వాత తమ భూములకు నీళ్లు అందుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాల్వల ద్వారా సజావుగా సాగు నీరు వస్తుండటంతో లిఫ్టు కింద సేద్యం ముమ్మరం కానుందని రైతులు ఆశాభావంతో ఉన్నారు. కాగా ఈ ఎత్తిపోతల పథకం కింద నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని మూడు గ్రామాల్లో 1,850 ఎకరాలు సాగులోకి రానున్నాయి.


పంటకాల్వలకు నీటిని విడుదల చేసిన దృశ్యం

రెండు గేట్ల నుంచి సాగర్ నీటి విడుదల

నాగార్జునసాగర్, కేతేపల్లి, ఆగస్టు 15: నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండు క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేరఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు(312.0450టీఎంసీలు) కాగా ప్రస్తుతం పూర్తిస్థాయిలో ఉంది. ఎగువన శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్‌కు 67,753 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దీంతో సాగర్ నీటి మట్టం ప్రస్తుతం 590 అడుగులుగా ఉంది. సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8023 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 7,518 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,988 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని రెండు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 16,200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 63,129 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువ నుంచి 67,753 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది.

గరిష్ఠానికి చేరువలో 'పులిచింతల'

మేళ్లచెర్వు : ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దులోని పులిచింతల ప్రాజెక్టు గరిష్ఠ మట్టానికి చేరువలో ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు(45.77) టీఎంసీలు కాగా గురువారం సాయంత్రానికి 173.91(40.47టీఎంసీ)అడుగులకు చేరువైంది. ఇదిలా ఉండగా ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 56,603 క్యూసెక్కులు కాగా తెలంగాణ జలవిద్యుదుత్పత్తి కేంద్రం నుంచి 16 వేల క్యూసెక్కుల నీటిని వినియోగిస్తూ నాలుగు యూనిట్ల ద్వారా 100 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్టు అన్నిగేట్లు మూసివేయగా అవుట్ ఫ్లో 16వేలు క్యూసెక్కులు నమోదైంది.


డిండి ప్రాజెక్టు ఆయకట్టుకు 20 రోజులవరకే నీరు

డిండి: నల్లగొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టు ఆయకట్టుకు 20 రోజులవరకు మాత్రమే సరిపడా నీరు నిల్వఉన్నట్లు అధికారులు గురువారం తెలిపారు. జూన్ 28 నుంచి వానాకాలం సీజన్ సాగు కోసం విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్ గరిష్ఠనీటిమట్టం 36(2.4టీఎంసీలు)అడుగులు కాగా నీటి విడుదలచేసే సమయంలో రిజర్వాయర్‌లో 26(1.2 టీఎంసీలు)అడుగులమేర నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో నీటి ఆధారంగా సుమారు 12వేల ఎకరాల్లో రైతులు వరినాట్లు వేశారు. మరో 10శాతం వరినాట్లు టెయిల్‌ఎండ్‌లో మిగిలి ఉన్నాయి. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 16 (0.4టీఎంసీలు) అడుగులు నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి ప్రాజెక్టులోకి నీరు చేరకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్షలలో పెట్టుబడులుపెట్టిన రైతులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా డిండి రిజర్వాయర్ నింపి ఈ సీజన్‌లో పంట పొలాలను కాపాడాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

'మూసీ'కి నిలకడగా ఇన్‌ఫ్లో

నల్లగొండ జిల్లా కేతేపల్లిలోని మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి ఇన్‌ఫ్లో నిలకడగా కొనసాగుతోంది. గురువారం సాయంత్రానికి 1009.48 క్యూసెక్కులుగా నమోదైంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 645అడుగులు కాగా, ప్రస్తుతం 642.30 అడుగులుగా నమోదైంది. 4.46టీఎంసీల పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల ప్రాజెక్టులో 3.77టీఎంసీల నీరు నిల్వ ఉంది. మూసీ కుడి, ఎడమ కాల్వలకు 256.41 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

పర్యాటకులు పోలీసుల సూచనలు పాటించాలి: సీఐ


సీఐ విడుదల చేసిన రూట్ మ్యాప్

నాగార్జునసాగర్ : ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌కు నిత్యం పెద్దసంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ప్రస్తుతం ప్రాజెక్టు నిండి క్రస్ట్‌గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న నేపథ్యంలో పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. దీనికి తోడు వరుస సెలవులతో రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రాజెక్టు సందర్శనకు పర్యాటకులు తరలివస్తున్నారు. దీంతో సాగర్‌కు వచ్చే మార్గంలో మలుపులు ఎక్కువగా ఉండటంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే కాకుండా ట్రాఫిక్ జాం సమస్య ఏర్పడుతోంది. పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలీసులు సూచనలు పాటించాలని సీఐ బీసన్న అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.

- పోలీసులు సూచించిన ప్రదేశంలోనే వాహనాలను నిలపాలి
- సాగర్ ప్రధాన రహదారి మొత్తం ఘాట్ రోడ్డు ఉంది. కాబట్టి ఇతర వాహనాలను ఓవర్ టేక్ చేయవద్దు
- కృష్ణానదిలో వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున నదిలోకి పర్యాటకులు వెళ్లొద్దు.
- పర్యాటకులు సాగర్‌లో ఉన్న పర్యాటక ప్రాంతాలను గురించి పర్యాటక శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకోవాలి.

పోలీసులు సూచించిన పార్కింగ్ ప్రదేశాలు

- ప్రధాన రహదారి కొత్త వంతెన నుంచి టీఎస్‌జెన్‌కో ప్రధాన జల విద్యుత్ కేంద్రం దారిలో శివాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా..
- జెన్‌కో అతిథిగృహం నుంచి డీఏవీ పాఠశాల మీదుగా టైగర్ వ్యాలీకాలనీలో 420 గ్యాలరీ లైన్ వరకు..
- డీఏవీ పాఠశాల మైదానంలో
- జెన్‌కో ఎస్‌బీటీ ఏటీఎం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ ప్రదేశాల్లోనే పర్యాటకులు తమ వాహనాలను పార్కింగ్ చేయాలని సీఐ కోరారు.

వల కాళ్లకు చిక్కి యువకుడి మృతి


శ్రీనివాస్ మృతదేహం

కేతేపల్లి, ఆగస్టు 15 : చేపల వేటకు వెళ్లిన యువకుడు వలలో చిక్కుకుని మృతి చెందాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం బొప్పారం గ్రామ శివారులోని మూసీ ప్రాజెక్టు కుడి కాల్వ తూము వద్ద గురువారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ శివతేజ తెలిపిన మేరకు సంఘటన వివరాలిలా ఉన్నాయి. నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన బైరబోయిన శ్రీనివాస్(30) అదే గ్రామానికి చెందిన కిరణ్, వెంకన్న, రాంమూర్తిలతో కలిసి మూసీ ప్రాజెక్టులో చేపల వేటకు విసురుడు వలలతో వచ్చారు. ప్రాజెక్టు కుడి కాల్వకు నీటి విడుదల కొనసాగుతుండడంతో అక్కడే వలలు విసురుతూ చేపలు పడుతున్నారు. నీటి ఉధృతి అధికంగా ఉండడంతో వల విసిరే క్రమంలో అదుపుతప్పి కాల్వ నీటిలో పడిపోయిన శ్రీనివాస్ కాళ్లకు వల చుట్టుకోవడంతో కదలలేని స్థితిలో నీటిలో మునిగిపోయాడు. ఇది చూసిన తోటి వారు కేకలు వేయడంతో పరిసరాల్లోని వారు అక్కడకు చేరే సరికే శ్రీనివాస్ పూర్తిగా నీటిలో మునిగిపోయాడు. దీంతో వారు నోములలోని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అక్కడ నుంచి వచ్చిన వారు కాల్వలో వెతికి శ్రీనివాస్ మృదేహాన్ని నీటి నుంచి వెలికితీశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శివతేజ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు నకిరేకల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ భార్య నాగమణి ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ వివరించారు.

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి ...

మఠంపల్లి, ఆగస్టు 15: అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బక్కమంతులగూడెంలో జరిగింది. ఎస్ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం చౌటపల్లి గ్రామానికి చెందిన ఐతగాని నాగార్జున(34) మైహోం పరిశ్రమలో వెల్డర్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 13న ఉదయం విధులకు వెళ్తున్నట్లు చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అదేరోజు సాయంత్రం ఇంటికి రాలేదు. స్నేహితుల, బంధువుల ఇంటికి వెళ్లి ఉంటాడని భావించిన కుటుంబసభ్యులకు గురువారం ఉదయం బక్కమంతులగూడెం గ్రామ శివారులో గాయాలతో చనిపోయి ఉండటాన్ని చిట్యాల వీరారెడ్డి చూసి సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. బైక్ పైనుంచి పడి చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. నాగార్జున తండ్రి కొండలు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నాగార్జునకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో

గుర్తుతెలియని మృతదేహం

మేళ్లచెర్వు, ఆగస్టు 15 : పులిచింతల బ్యాక్ వాటర్‌లో గురువారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని సూర్యాపేట జిల్లా చింతలపాలెం ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పులిచింతల ప్రాజెక్టు ఎగువ భాగాన పాత వెల్లటూరు సమీపంలో సుమారు 35,40 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారన్నారు. వ్యక్తి చనిపోయి సుమారు రెండు, మూడు రోజులవుతుందని, అతడి ఒంటిపై మెరూన్ కలర్ షర్ట్, నల్లప్యాంట్ ధరించారని, మృతదేహాన్ని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించామన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడికి మతిస్థిమితం సరిగా లేదని, కొద్దిరోజులుగా ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాడని, మతిస్థిమితం సరిగా లేనందునే ప్రాజెక్టు వాటర్‌లో మునిగి చనిపోయినట్లుగా బావిస్తున్నామన్నారు. మృతదేహంపై ఎటువంటి గాయాలు లేవని ఆనవాళ్లు తెలిసిన వారు 8712686047 సెల్‌నెంబర్‌లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు.

భువనగిరి సమీపంలో రైలుపట్టాలపై

భువనగిరి టౌన్, ఆగస్టు 15: యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి సమీపంలోని భువనగిరి- పగిడిపల్లి రైల్వేస్టేషన్ల మధ్య రైలుపట్టాలపై గురువారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు భువనగిరి రైల్వే పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ జే కృష్ణారావు తెలిపారు. గుర్తుతెలియని పురుషుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడు సుమారు 45 ఏళ్ల వయస్సు ఉంటాడని, లేత ఆకుపచ్చ టీషర్ట్, ఆకుపచ్చ నైట్ పాయింట్ బ్లాక్ షూ ధరించి ఉన్నాడని తెలిపారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్లు, మృతుని ఆచూకీ తెలిసిన వారు సెల్ నెంబర్లు 9848222169, 8712568454కు సమాచారం ఇవ్వాలని కోరారు.

అదృశ్యమైన వ్యక్తి మృతదేహం లభ్యం

భువనగిరి టౌన్, ఆగస్టు 15 : ఇంటి నుంచి అదృశ్యమైన వ్యక్తి నాలుగు రోజుల అనంతరం మృతి చెందాడు. అతడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ధోబీవాడకు చెందిన తాపీమేస్త్రీ రత్నపురం ముత్యాలు(52) ఈ నెల 11న ఇంటి నుంచి అదృశ్యమయ్యాడు. ఆ రోజంతా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో 12న పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం ఉదయం మండలంలోని పడిగిపల్లిలోని ఓ కల్వర్టులో ఓ మృతదేహం పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో మృతదేహాన్ని వెలికి తీశాక అప్పటికే నమోదైన మిస్సింగ్ కేసు ఫొటో ఆధారంగా మృతుడిని గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బైక్‌ల దొంగ అరెస్టు

సూర్యాపేట క్రైం, ఆగస్టు 15 : ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి బైక్‌లను దొంగిలించి వాటి విక్రయం ద్వారా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తున్న దొంగను సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి ఎనిమిది బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాత్రి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ జీ రాజశేఖర్ కేసు వివరాలు వెల్లడించారు. ఈ నెల 15వ తేదీన పట్టణ ఎస్ఐ లింగయ్య సిబ్బందితో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నాడు. ఆ సమయంలో చౌటుప్పల్ పట్టణానికి మండల కిరణ్‌కుమార్ బైక్‌పై ఖమ్మం వెళ్తున్నాడు. పోలీసులు అతడిని ఆపి తనిఖీ చేసేందుకు ప్రయత్నించగా పారిపోయే ప్రయత్నించాడు. వెంటనే అతడిని పట్టుకొని ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పలేదు. పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించడంతో కొంతకాలంగా సూర్యాపేట, ఖమ్మం, మిర్యాలగూడ, కోదాడ పట్టణాల్లో బైక్‌లను దొంగిలించినట్లు అంగీకరించాడు. అతడిపై కేసు నమోదు చేసి దొంగిలించిన బైక్‌లను స్వాధీన పర్చుకొని కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్ఐ లింగయ్య, సిబ్బంది గొర్ల కృష్ణయ్య, గోదేశి కర్ణాకర్, జోగు సైదులు, ఆనంద్, మధు, సునీల్ ఉన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్, విద్యా, వ్యాపార, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయి పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలో పాటు పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

● ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్


ఆలేరులో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య


భువనగిరి: క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి


భువనగిరిలో స్వాతంత్ర్య వేడుకల్లో నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు


సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్‌లో జాతీయ జెండాతో చిన్నారి మనోజ్ఞలక్ష్మి


యాదగిరిగుట్ట కొండపై జెండాను ఆవిష్కరిస్తున్న ఈవో భాస్కర్‌రావు


మోత్కూరులో జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


భువనగిరి: బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి


భువనగిరి: మునిసిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ వెంకటేశ్వర్లు


భువనగిరిలో విద్యార్థినుల నృత్యప్రదర్శన


చౌటుప్పల్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న మునిసిపల్ చైర్మన్ రాజు


గుట్టలో కోర్టు ఎదుట జెండాను ఎగురవేస్తున్న ఇన్‌చార్జి న్యాయమూర్తి నాగేశ్వర్‌రావు


భువనగిరి: బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్


భువనగిరి: సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు


జగదేవ్‌పూర్ చౌరస్తాలో జెండా ఎగురవేస్తున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి


మండలి చైర్మన్ ప్రసంగిస్తుండగా ఇల్లు కావాలి అంటూ వివాదం చేస్తున్న మహిళ


పోచంపల్లిలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి

ఉత్తమ అవార్డులు అందుకుంది వీరే..


ఉత్తమ అవార్డు అందుకుంటున్న లాయక్‌అలీ


వెంకటేశ్వర్లు, సాహితి, యశోద, జగన్మోహన్‌ప్రసాద్, రామారావు, ప్రతాప్‌సింహారెడ్డి, శ్రీకాంత్, రఫి, పరమేష్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు


వేణుకుమార్, అనిల్, సురేష్


శోభన్‌బాబు, గంగాధర్, అనిల్‌కుమార్, కరణ్‌రెడ్డి, మహ్మద్ ఉస్మాన్, షఫీఅహ్మద్, మహేష్, స్వప్న, వినోద్‌కుమార్, కాసీమా, రమణ

సంబురంగా స్వాతంత్ర్య వేడుకలు

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్: భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రగతిపై ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుడు గుడ్డిమల్కాపురానికి చెందిన 97 సంవత్సరాల మన్నె గోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. మాదక ద్రవ్యాలరహిత జిల్లాగా తీర్చిదిద్దే సంకల్పంతో అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. రూ.164కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు గ్రామీణ మహిళా సంఘాలకు, రూ.47కోట్ల మెప్మా రుణాలను పట్టణాల్లోని మహిళా సంఘాలకు, రూ.11కోట్ల స్త్రీ నిధి రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఉత్సాహపరిచాయి. 41 ప్రభుత్వ శాఖలకు చెందిన 142మంది అధికారులు, ఉద్యోగులకు శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మునిసిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కలెక్టర్ హనుమంతు కె.జెండగే, డీసీపీ ఎం రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు గంగాధర్, బెన్‌షోలామ్ ఉత్తమ అవార్డులు అందజేసి అభినందించారు.

● అన్ని ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్యాలయాలు, బస్తీల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించి మిఠాయిలు పంపిణీ చేశారు. భువనగిరి ఖిల్లాపై పర్యాటకుల సందడి పెరిగింది. కాగా జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు, క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో డీసీపీ ఎం రాజేష్‌చంద్ర, మునిసిపల్ కార్యాలయంలో చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. అలాగే బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, స్థానిక జగదేవ్‌పూర్ చౌరస్తాలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సీపీఎం, సీపీఐ కార్యాలయాల్లో జిల్లా కార్యదర్శులు ఎండి జహాంగీర్, గోద శ్రీరాములు, భువనగిరి క్లబ్‌లో మాజీ కార్యదర్శి పోతంశెట్టి చంద్రపాల్ జెండాను ఎగురవేశారు. పలు సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు.

● జడ్పీ కార్యాలయంలో సీఈవో ఎన్ శోభారాణి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పి అమరేందర్, డీపీవో ఆర్ సునంద, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ అంజిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, డీటీవో కార్యాలయంలో డీటీవో సాయికృష్ణ, మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.



శకటాల ప్రదర్శనలో పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు

● భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు శ్రీకాంత్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రాపర్తి భాస్కర్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, జలాల్‌పూర్ ఎస్ఆర్‌టీఆర్ఐ సంస్థలో డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మీ, గాంధీ విగ్రహం వద్ద మునిసిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీశ్రీనివాస్, నేతాజీ విగ్రహంవద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● వలిగొండ మండలంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి జగన్నాథరావు, ఎస్ఐ మహేందర్, ఏవో అంజానిదేవి, పీఏసీఎస్‌లో సూరకంటి వెంకట్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ అధికారి సందీప్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కార్యదర్శి వెంకటలక్ష్మీ జాతీయ జెండాను ఎగురువేశారు.

● బీబీనగర్ మండలంలో ఎండీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైద్యాధికారి యాదగిరి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

● మోత్కూరు పట్టణంలో మునిసిపల్ చైర్ పర్సన్ గుర్రం కవితలక్ష్మీనర్సింహారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఎ.శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్‌రావు, హైస్కూల్ హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, సత్యనారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య, గ్రంథాలయ ఇన్‌చార్జి బాబుచారి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎం.సోమయ్య ఆయా కార్యాలయాల వద్ద జెండాలను ఆవిష్కరించారు.

● అడ్డగూడూరు మండలంలో తహసీల్దార్ అమనగంటి శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

● ఆలేరు మండలంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, మండల ప్రత్యేక అధికారి అనురాధ, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ దీప్తి జాతీయ జెండాలను ఎగురవేశారు.

● యాదగిరిగుట్ట కొండపైన ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తితో కలిసి ఆలయ పరిపాలన అధికారి ఏ.భాస్కర్‌రావు జెండాను ఆవిష్కరించారు.

● యాదగిరిగుట్ట మండలంలో మున్సిఫ్ కోర్టు సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏసీపీ నవీన్‌కుమార్, డాక్టర్ పావని, పీఏసీఎస్ చైర్మన్లు గొంగిడి మహేందర్‌రెడ్డి, రాంరెడ్డి, ఆర్టీసీ డీఎం శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వవిప్ అయిలయ్య జెండాలను ఆవిష్కరించారు.

● తుర్కపల్లి మండలంలో తహసీల్దార్ జి.దేశ్యా, ఎంపీడీవో ఝాన్సీలక్ష్మీబాయి, ఎస్ఐ తక్యుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాలను ఆవిష్కరించారు.

● మోటకొండూరు మండలంలో తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీవో ఇందిర, ఎస్ఐ పాండు, ఎల్లంల సంజీవరెడ్డి జెండాలను ఆవిష్కరించారు.

● గుండాలలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశం, తహసీల్దార్ జలకుమారి, వెటర్నరీ డాక్టర్లు యాకూబ్, ప్రత్యూష, మండల వైద్యాధికారి హైమావతి పాల్గొన్నారు.

● ఆత్మకూరు(ఎం) మండలంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, తహసీల్దార్ వి.రవికుమార్, ఎంపీడీవో రాములునాయక్, వైద్యాధికారి వంశీకృష్ణ, ప్యాక్స్ చెర్మన్ జె.శేఖర్‌రెడ్డి, డీటీ సఫీయొద్దీన్ పాల్గొన్నారు.

● రాజాపేట మండలంలోని రాజాపేట, బొందుగుల, రఘునాథ్‌పురం, బేగంపేట తదితర గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

● చౌటుప్పల్ పట్టణంలో జూనియర్ సివిల్‌కోర్టు జడ్జి మహతీవైష్ణవి, ఆర్డీవో శేఖర్‌రెడ్డి, ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, తహసీల్దార్ హరికృష్ణ, ఏఎంసీ సెక్రటరీ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఏవో ముత్యాల నాగరాజు, సీహెచ్‌సీ సూపరింటెంట్ కె. అలివేలు, వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు జెండాలను ఆవిష్కరించారు.

● సంస్థాన్ నారాయణపురం మండలంలో ఎస్ఐ జగన్ మహ్మదాబాద్ మాజీ సర్పంచ్ సునీత పాల్గొన్నారు.

● రామన్నపేట మండలంలో జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, తహసీల్దార్ లాల్‌బహద్దూర్, ఎంపీడీవో భూక్యానాయక్, సీఐ వెంకటేశ్వర్లు, జాతీయ జెండాను ఎగురవేశారు.

రెడ్‌క్రాస్ శకటానికి ప్రోత్సాహక బహుమతి

మోత్కూరు, ఆగస్టు 15: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రెడ్‌క్రాస్ సొసైటీ ప్రదర్శించిన శకటానికి ప్రోత్సాహక బహుమతి లభించిందని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. ప్రోత్సాహక బహుమతిని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కలెక్టర్ హనుమంతు కె.జెండగే నుంచి ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్‌లో రెడ్‌క్రాస్ జిల్లా శాఖ నిర్వహించిన సేవా కార్యక్రమాల ఫొటో ప్రదర్శనను వారు తిలకించారన్నారు. డీసీపీ రాజేష్‌చంద్ర, రెడ్‌క్రాస్ డివిజన్ అధ్యక్షుడు సద్ది వెంకట్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్లు హమీద్, జంపాల అంజయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, కె.ప్రభాకర్ రెడ్డి, రాంబాయమ్మ, ఎల్లంకి పురుషోత్తంరెడ్డి, బీసు మత్స్యగిరి పాల్గొన్నారు.


ప్రశంసా పత్రం అందుకుంటున్న రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

మోత్కూరు, ఆగస్టు 15: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని డాక్టర్ కోక భిక్షం కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు ఆయన తన సొంత ఖర్చుతో గురువారం బహుమతులను ప్రదానం చేశారు. హెచ్ఎం తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ దబ్బెటి శైలజ, అవిశెట్టి అవిలిమల్లు, ఎడ్ల శ్రీనివాస్, తీపిరెడ్డి సోమిరెడ్డి, జక్క మోహన్‌రెడ్డి, రాజు, రమేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సంస్థాన్ నారాయణపురం, ఆగసస్టు 15: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 1991-92 జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఆనాటి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు బోధనలు నేర్పిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను సన్మానించారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

ఆత్మకూరు(ఎం) ఆగస్టు 15: రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం లాంటిదని ఎస్ఐ కృష్ణయ్య అన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన రక్తదానశిబిరాన్ని ఎస్ఐ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు పి.పూర్ణచందర్‌రాజు. కె.నరేందర్ గుప్త, బి.ఉప్పలయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడేది సీపీఎం మాత్రమే


పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న జహంగీర్

రామన్నపేట, ఆగస్టు 15: ప్రజల పక్షాన పోరాడేది సీపీఎం మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. గురువారం రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామంలో పలువురు సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలతో నిమిత్తం లేకుండా నిరంతరం సీపీఎం ప్రజా ఉద్యమాలు చేస్తుందన్నారు. పార్టీలో చేరినవారిలో పులిపలుపుల నాగార్జున, వస్కుప్పల ఎల్లయ్య, కమ్మంపాటి ఉప్పలయ్య, బూడిద వీరస్వామి, నాగరాజు ఉన్నారు. నాయకులు మాటూరి బాలరాజు, మేక అశోక్‌రెడ్డి, జెల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, శ్రీనివాస్, జితేందర్, ఉపేందర్, బల్గూరి అంజయ్య, ఉంద్రాతి నర్సింహ, గునుగుంట్ల సత్యనారాయణ, ఉమాపతి, పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మరణించిన పార్టీ నాయకుడు పిట్టల శ్రీనివాస్ కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


విద్యార్థులకు నగదు ఆర్థిక సాయం అందచేస్తున్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

భువనగిరి రూరల్, ఆగస్టు 15: క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ అన్నారు. గురువారం భువనగిరి మండలంలోని అనంతారం జడ్పీ హైస్కూల్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషకాన్ని అందచేశారు. గత ఏడాది పదో తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.3వేలు, 6వ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ.2వేల చొప్పున నగదు ఆర్థిక సాయం అందచేసి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగ రాజన్, రోటరి క్లబ్ ప్రతినిధులు పక్కీరు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.